




TGTEL/26/A2235

వాస్తవాలు పలుకు **DD9 వార్త**

తెలుగు దినపత్రిక


## చిరంజీవి కొత్త చిత్రం.. ముహూర్తం కుదిరింది





హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 07 | 19-05-2026 మంగళవారం | పేజీలు: 04 | వెల: 3/-


# బండి భగీరథ్ కేసు దర్యాప్తు ముమ్మరం

**సాక్షుల వాంగ్మూలాలు సేకరించిన పోలీసులు**
**పేట్ బషీరాబాద్ స్టేషన్‌లో నిందితుడి స్నేహితుల విచారణ**
**ఘటన జరిగిన రోజు పరిణామాలపై ఆరా**
**కీలక వివరాలను నమోదు చేసిన పోలీసులు**
**శనివారం రాత్రి నిందితుడి అరెస్ట్**
**చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్**
**తాను ఏ తప్పూ చేయలేదంటూ విచారణలో వెల్లడి**
**పూర్తిస్థాయి నిజాలు రాబట్టేందుకు పోలీస్ కస్టడీకి కోరనున్నట్లు వెల్లడి**
**ఫామ్‌హౌస్‌లు, అపార్ట్‌మెంట్‌లలో సాంకేతిక ఆధారాల సేకరణ**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన చట్టవ్యతిరేక పోక్సో కేసులో సైబరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీసులు తమ దర్యాప్తును అత్యంత వేగవంతం చేశారు. ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణానికి సంబంధించి బాధితురాలి తల్లి ఇచ్చిన అధికారిక ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణను లోతుగా జరుపుతున్నారు. సదరు ఫిర్యాదులో ఘటన జరిగిన సమయంలో భగీరథ్‌తో పాటు ఉన్న కొందరు స్నేహితుల పేర్లను, అలాగే ఆ తర్వాత ఈ దారుణాన్ని బయటకు రాకుండా అణచివేసేందుకు, రాజీ కుదిర్చేందుకు తెరవెనుక ప్రయత్నించిన మరికొంత మంది ప్రముఖుల వివరాలను బాలిక తల్లి పోలీసులకు స్పష్టంగా వివరించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన దర్యాప్తు అధికారులు ..మిగతా 2లో



## బండి సంజయ్ తప్పు చేయలేదు


**బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదన్న రామచందర్ రావు**
**బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ**
**వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పడు ప్రచారం సరికాదన్న రామచందర్ రావు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదని, కానీ ఆయనపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు.

బండి సంజయ్ పైనా, బీజేపీపైనా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బీఆర్ఎస్ రాష్ట్రమంతా పోస్టర్లు వేయించిందని విమర్శించారు. బండి సంజయ్ కుటుంబ సభ్యులు తప్పు చేస్తే న్యాయపరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కానీ బండి సంజయ్‌ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ..మిగతా 2లో

# హైదరాబాద్ గ్రీన్ లంగ్స్‌కు సుప్రీం రక్షణ కవచం

**కేబీఆర్ పార్కు పరిధిలో చెట్ల నరికివేతపై అత్యున్నత న్యాయస్థానం స్టే**
**పార్కు పర్యావరణ పరిరక్షణపై సుప్రీంకోర్టు సంచలన మధ్యంతర ఉత్తర్వులు**
**ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోని 25-35 మీటర్ల లోపు ఒక్క చెట్టును కూడా ముట్టడానికి వీల్లేదని వెల్లడి**
**ఫ్లైఓవర్లు, మల్టీ లెవల్ పార్కింగ్ పనులకు బ్రేక్: తెలంగాణ ప్రభుత్వ ఉపశమన విజ్ఞప్తి తిరస్కరణ**
**నగరంలో ఉన్న సున్నితమైన అటవీ ప్రాంతాన్ని మౌలిక వసతుల పేరిట ధ్వంసం చేయలేరని వ్యాఖ్యలు**
**ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు వల్ల బఫర్ జోన్ కుంచించుకుపోతోందంటూ కాజల్ మహేశ్వరి స్పెషల్ లీవ్ పిటిషన్**
**వన్యప్రాణి సంరక్షణ చట్టం పరిధిలోని జాతీయ వనానికి ముప్పు వాటిల్లితే కోలుకోవడం అసాధ్యమని హెచ్చరిక**
**గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన పర్యావరణ ప్రేమికులు**
**పందొమ్మిది వేల మంది అభ్యంతరాలను, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టిన సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం తలపెట్టిన "యువజన మరియు క్రీడా వారోత్సవాలు" సోమవారం ఉదయం హైదరాబాద్ నగరంలోని చారిత్రాత్మక లాల్ బహదూర్ (ఎల్బీ) స్టేడియంలో అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నగరంలోని ఎల్బీ స్టేడియం ..మిగతా 2లో

## తెలంగాణలో క్రీడా వారోత్సవాలు ప్రారంభం

### ఎల్బీ స్టేడియంలో '5కే వాకథాన్'ను ప్రారంభించిన మంత్రులు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడా సంబరాలకు అంకురార్పణ
ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో మంత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా శ్రీకారం
క్రీడాకారులు, యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన మెగా జుంబా నృత్య ప్రదర్శనలు
క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రవాణా శాఖ మంత్రి పొన్నం ఆధ్వర్యంలో కార్యక్రమాల పర్యవేక్షణ
ఎల్బీ స్టేడియం నుండి అసెంబ్లీ మీదుగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన భారీ '5 కే వాకథాన్'
రెండు వేల మందికి పైగా యువ అథ్లెట్లు, క్రీడా ప్రేమికుల భాగస్వామ్యంతో కదంతొక్కిన హైదరాబాద్
ఎల్బీ ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులు, మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా యోగా, ధ్యాన శిబిరాలు
నిత్య జీవితంలో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసమే ఏకైక మార్గమని మంత్రుల పిలుపు

**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ..మిగతా 2లో



## కొడంగల్‌లో ధాన్యం ధర్నా..

### విత్తనాల 'స్కామ్'పై సబిత ఆగ్రహం

**దౌలాబాద్‌లో బీఆర్ఎస్ భారీ రస్తారోకో**
**రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**
**కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శ**
**వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం**
**విత్తనాల పంపిణీలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ**
**పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన సబితా ఇంద్రారెడ్డి**




# వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు
కరీంనగర్ కలెక్టరేట్‌లో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష
జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం
ఇప్పటికే వంద శాతం వడ్లు కేంద్రాలకు రాక
సేకరించిన ధాన్యానికి 63 శాతం మేర నిధులు
రూ.237.39 కోట్ల నిధులు బ్యాంకుల ద్వారా రైతుల ఖాతాల్లో జమ
రవాణా సమస్యల పరిష్కారానికి పోలీసు, రవాణా శాఖల ప్రత్యేక నిఘా
ఎక్కడి లారీలను అక్కడ వాడాలని ఆదేశం
రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యంపై అసంతృప్తి
అదనపు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచన
లోకల్ హమాలీల వినియోగంతోనే సమస్యకు చెక్
బీహార్ కార్మికులపైనే ఆధారపడటం వల్లే ఇబ్బందులు
మహిళా సాధికారతకు ప్రాధాన్యం
ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తప్పేందుకు ఐకేపీలకు ప్రోత్సాహం
భవిష్యత్తు అవసరాల కోసం సన్న బియ్యం సాగుపై అవగాహన



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించిన యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా రాబోయే వారం రోజుల్లోగా వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా అధికార యంత్రాంగాన్ని, రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ..మిగతా 3లో

## ఉత్తరప్రదేశ్‌లో వరుస రోడ్డు ప్రమాదాలు

**వేర్వేరు ఘటనల్లో 17 మంది దుర్మరణం**
**లఖీమ్‌పుర్ ఖీరీ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం**
**ట్రక్కును ఢీకొట్టిన టాటా మ్యాజిక్ వాహనం**
**పొట్టకూటి కోసం వెళ్తుండగా కాటేసిన కాలం**
**కూలీల జీవితాల్లో నిండిన తీరని చీకట్లు**
**నుజ్జునుజ్జు అయిన ప్రయాణికుల వ్యాన్**
**శిథిలాల నుండి మృతదేహాల వెలికితీత**
**ప్రమాద ఘటనపై యూపీ సీఎం యోగి దిగ్భ్రాంతి**
**అమేఠీలో ప్రయాణికుల బస్సులో చెలరేగిన మంటలు**
**డ్రైవర్, కండక్టర్ సమయస్ఫూర్తితో తప్పిన ముప్పు**
**బహ్రైచ్-నేపాల్ సరిహద్దు రహదారిపై కారు ప్రమాదం**
**షాజహాన్‌పూర్‌లో ఆటోరిక్షాను ఢీకొట్టిన ట్రక్**
**అక్కడికక్కడే ముగ్గురు అక్కడికక్కడే మృతి**
**రాష్ట్రవ్యాప్తంగా రక్తాసిక్తమైన రహదారులు**
**రవాణా నిబంధనలు, భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు**




**ఉత్తరప్రదేశ్, (డిడి9 వార్త):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గత ఇరవై నాలుగు గంటల వ్యవధిలో సంభవించిన వేర్వేరు ఘోర రహదారి ప్రమాదాలు భారీ ప్రాణనష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరిగిన నాలుగు వేర్వేరు దుర్ఘటనలలో మొత్తం 17 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు. వీటిలో అత్యంత ఘోరమైన ప్రమాదం లఖీమ్‌పుర్ ఖీరీ జిల్లాలో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం పూట కూలి పనుల కోసం ప్రయాణికులతో వెళ్తున్న ఒక చిన్న వ్యాన్, వేగంగా వెళ్తున్న ట్రక్కును వెనుక ..మిగతా 3లో

# బండి సంజయ్ తప్పు చేయలేదు

మొదటిపేజీ తరువాయి

ప్రచారం చేయడమేమిటని ప్రశ్నించారు. బండి సంజయ్‌ని కేటీఆర్ లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో మహిళలపై నేరాలు 67 శాతం పెరిగాయని ఆరోపించారు. మహిళలపై జరిగిన అత్యాచారానికి సంబంధించి కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ బాలిక కేసులో లేదా మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్ళినప్పుడు లేదా తనను ఎమ్మెల్యే వేధిస్తున్నారని ఓ మహిళా సర్పంచ్ ఫిర్యాదు చేసినప్పుడు వారు రాజీనామా చేశారా అని నిలదీశారు.



ప్రజా సమస్యలపై పోరాటం చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈకార్ రేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదని ఆరోపించారు.

# బండి భగీరథ్ కేసు దర్యాప్తును ముమ్మరం

మొదటిపేజీ తరువాయి

సోమవారం నాడు ఫిర్యాదులో పేర్కొన్న నిందితుడి స్నేహితులను, సహచరులను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సుదీర్ఘంగా విచారించారు. అసలు ఆ రోజటి ఉదంతం వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి, సంఘటన జరిగిన ప్రదేశంలో ఎవరెవరు ఉన్నారు, ఘటన తర్వాత ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి అనే పలు కీలకమైన అంశాలపై వారిని పదే పదే ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. అనంతరం వారి నుండి సేకరించిన కీలక సమాచారాన్ని, వారి వ్యక్తిగత వాంగ్మూలాలను చట్టబద్ధంగా రికార్డు చేసి కేసు డైరీలో పొందుపరిచారు.

ఈ హైప్రొఫైల్ కేసులో శాస్త్రీయ మరియు తిరుగులేని నిరూపణ ఆధారాలను సేకరించడంపైనే పోలీసులు ప్రస్తుతం తమ పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. శనివారం రాత్రి నాటకీయ పరిణామాల మధ్య నిందితుడైన బండి భగీరథ్‌ను అరెస్టు చేసిన పోలీసులు, అతడిని రహస్యంగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి దాదాపు రెండు గంటల పాటు ముమ్మరంగా ప్రశ్నించిన విషయం విదితమే. పోలీస్ విచారణ సమయంలో నిందితుడి నుండి కీలక వాంగ్మూలాన్ని సేకరించిన అధికారులు, ఆ వివరాలన్నింటినీ రిమాండ్ రిపోర్టులో స్పష్టంగా పొందుపరిచారు. కేసు నమోదైన వెంటనే పోలీసులకు దొరకకుండా ఎందుకు పరారయ్యారు, ఎక్కడెక్కడ ఆశ్రయం పొందారు అనే అంశాలపై ప్రధానంగా ప్రశ్నలు సంధించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే విచారణలో భాగంగా భగీరథ్ తన వద్ద ఉన్న కొన్ని వ్యక్తిగత ఆధారాలను మరియు డిజిటల్ డేటాను పోలీసులకు సమర్పిస్తూ, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తాను ఎలాంటి తప్పూ చేయలేదని గట్టిగా వాదించినట్లు సమాచారం. అయినప్పటికీ బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదును, ప్రాథమిక వాంగ్మూలాన్ని బేస్ చేసుకుని పోలీసులు అతడిపై ప్రశ్నల వర్షం కురిపించారు. చివరగా బాధితురాలైన మైనర్ బాలిక చెప్పిన విషయాలతో నిందితుడి సమాధానాలను సరిపోల్చి చూశారు. అనంతరం చట్టప్రకారం అతడికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, రాత్రి వేళ న్యాయమూర్తి నివాసంలో హాజరుపరిచి కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి కేంద్ర కారాగారానికి రిమాండ్ ఖైదీగా తరలించారు.

ఈ కేసులో మరిన్ని లోతైన నిజాలను, కుట్ర కోణాలను వెలికితీసేందుకు భగీరథ్‌ను కొన్ని రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ మేడ్చల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి పోలీసులు సర్వం సిద్ధం చేస్తున్నారు.

ఈ కేసులో ఇప్పటికే మైనర్ బాధితురాలు, ఆమె తల్లి, మరియు ప్రధాన నిందితుడు భగీరథ్ ఇచ్చిన వేర్వేరు వాంగ్మూలాలు రికార్డుల్లో ఉన్నందున, ఇప్పుడు సాక్షులుగా విచారించిన స్నేహితులు చెప్పే విషయాలు న్యాయస్థానంలో అత్యంత కీలకం కానున్నాయి. వీరంతా చెప్పిన పచ్చి నిజాలతో పాటు పోలీసులు సాంకేతికంగా, శాస్త్రీయంగా ఇతర రూపాల్లోనూ బలమైన సాక్ష్యాలను సేకరిస్తున్నారు. నిందితులు తిరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొయినాబాద్ పరిధిలోని రెండు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లతో పాటు నానక్‌రాంగూడ ప్రాంతంలోని ఒక ప్రముఖ సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను పోలీసులు ఇప్పటికే జల్లెడ పట్టి అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను, విజిటర్స్ రిజిస్టర్లను మరియు ఇతర కీలక డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు మే 16వ తేదీ ఉదయం నిందితుడు దేశం విడిచి పారిపోకుండా పోలీసులు విమానాశ్రయాలకు లుకౌట్ నోటీసులు జారీ చేయడమే కాకుండా, అతడిని పట్టుకోవడానికి 5 ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికారిక నివాసానికి సైతం వెళ్లి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ నాటకీయ పరిణామాల నేపథ్యంలో బండి సంజయ్ స్వయంగా సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా తన కుమారుడిని తానే స్వయంగా పోలీసులకు అప్పగించానని రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రకటించారు. ఆ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే భగీరథ్‌ను అధికారికంగా అరెస్టు చేసినట్లు సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు మీడియాకు వెల్లడించారు.

ఏది ఏమైనప్పటికీ ఈ మొత్తం పోక్సో కేసులో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 183 ప్రకారం మేడ్చల్ కోర్టు న్యాయమూర్తి సమక్షంలో మైనర్ బాలిక నేరుగా ఇచ్చిన రహస్య వాంగ్మూలమే అత్యంత ప్రాణాధారంగా మారనుంది. శనివారం ఉదయం పూట మహిళా పోలీసుల రక్షణ నడుమ బాధితురాలిని కోర్టుకు తీసుకెళ్లిన అధికారులు, అక్కడ న్యాయమూర్తి ముందు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. సాధారణంగా పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో న్యాయమూర్తి స్వయంగా నమోదు చేసే బాధితురాలి వాంగ్మూలానికి న్యాయవ్యవస్థలో అత్యధిక ప్రాధాన్యత, విలువ ఉంటాయి. పోలీసుల దర్యాప్తు ప్రక్రియ మరియు కోర్టులో నడిచే ట్రయల్ అంతా కూడా ముందుముందు ఈ వాంగ్మూలం చుట్టూనే తిరుగుతుంది. న్యాయ నిబంధనల ప్రకారం ఈ సున్నితమైన వాంగ్మూలాన్ని అధికారులు ప్రత్యేక వీడియో రికార్డింగ్ ద్వారా డిజిటల్ రూపంలో అత్యంత భద్రంగా భద్రపరుస్తారు. భవిష్యత్తులో కోర్టు విచారణ సమయంలో బాధితురాలు పదే పదే న్యాయస్థానానికి హాజరై మానసిక క్షోభకు గురికావాల్సిన అవసరం లేకుండా, ఈ రికార్డెడ్ వాంగ్మూలాన్నే ప్రధాన సాక్ష్యంగా కోర్టు పరిగణిస్తుంది. ఇప్పటికే ఫిర్యాదుదారు అయిన బాలిక తల్లి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు మేజిస్ట్రేట్ ముందు రికార్డు చేసినందున, ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేసేందుకు చట్టపరంగా అన్ని అడుగులు పడుతున్నాయని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.




# హైదరాబాద్ 'గ్రీన్ లంగ్స్'కు సుప్రీం రక్షణ కవచం

మొదటిపేజీ తరువాయి

టెన్నిస్ కాంప్లెక్స్ వేదికగా ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలకు రాష్ట్ర గౌరవ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. వారోత్సవాల ప్రారంభ సూచికగా స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'మెగా జుంబాస ఫిట్‌నెస్ కార్యక్రమం అక్కడికి చేరిన వేలాది మందిని విశేషంగా ఆకట్టుకుంది. వేగవంతమైన సంగీత వాయిద్యాల నడుమ సాగిన ఈ జుంబా నృత్య ప్రదర్శనలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ స్వయంగా పాల్గొని యువ క్రీడాకారులతో కలిసి అడుగులు వేస్తూ వారిలో సరికొత్త జోష్ నింపడం విశేషం.

జుంబా ప్రదర్శన అనంతరం క్రీడాకారుల్లో శారీరక శ్రమ మరియు ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహించిన భారీ '5 కే వాకథాన్' కార్యక్రమాన్ని మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ కలిసి జెండా ఊపి ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ నడక సాగుతున్నంత సేపూ క్రీడాకారుల జయజయ ధ్వానాలతో హైదరాబాద్ నడిబొడ్డు మార్మోగిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన దాదాపు 2,000 మందికి పైగా యువ క్రీడాకారులు, అథ్లెట్లు, విద్యార్థులు ఈ వాకథాన్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ సుదీర్ఘ నడక యాత్ర బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ మీదుగా సాగి, ఆపై సుందరమైన ట్యాంక్ బండ్ రహదారిని తాకుతూ, చారిత్రాత్మక అంబేద్కర్ మహావిగ్రహం పరిసరాల గుండా ముందుకు సాగింది. అక్కడ నుండి బూర్గుల రామకృష్ణారావు భవనం, ఈగల్ సర్కిల్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం మరియు అసెంబ్లీ కంట్రోల్ రూమ్ మీదుగా ప్రయాణిస్తూ, చివరకు ఎల్బీ ఇండోర్ స్టేడియం ప్రాంగణానికి చేరుకోవడంతో ఈ భారీ వాకథాన్ విజయవంతంగా ముగిసింది. రోడ్ల వెంట నడుస్తున్న క్రీడాకారులను ఉద్దేశించి మంత్రులు మాట్లాడుతూ, యువత తమ రోజువారీ జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని, అప్పుడే ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి పునాది పడుతుందని ఆకాంక్షించారు.



వాకథాన్ ముగిసిన తర్వాత ఎల్బీ ఇండోర్ స్టేడియం లోపల సమాజంలోని భిన్న వర్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యోగా మరియు మెడిటేషన్ (ధ్యానం) శిబిరాలు ప్రారంభమయ్యాయి. సమాజంలో వెనుకబడిన లేదా ప్రత్యేక శ్రద్ధ అవసరమైన దివ్యాంగులు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్ల (వృద్ధుల) శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఈ ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రశాంతమైన ధ్యాన కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా పాల్గొని, యోగాసనాలు వేస్తూ అందరినీ ప్రేరేపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యాంత్రిక మరియు ఒత్తిడితో కూడిన జీవన విధానంలో మానసిక ప్రశాంతతను దక్కించుకోవడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి యోగా మరియు నిరంతర ధ్యానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉదయం పూట కొంత సమయాన్ని తమ ఆరోగ్యం కోసం కేటాయించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క యువకుడు, క్రీడా ప్రేమికుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు సాగనున్న ఈ సంబరాల్లో భాగంగా జిల్లాల వారీగా విభిన్న క్రీడా పోటీలను, యువజన సదస్సులను విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# తెలంగాణలో క్రీడా వారోత్సవాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

పెంపొందించడానికి ప్రభుత్వం తలపెట్టిన "యువజన మరియు క్రీడా వారోత్సవాలు" సోమవారం ఉదయం హైదరాబాద్ నగరంలోని చారిత్రాత్మక లాల్ బహదూర్ (ఎల్బీ) స్టేడియంలో అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నగరంలోని ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ వేదికగా ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలకు రాష్ట్ర గౌరవ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. వారోత్సవాల ప్రారంభ సూచికగా స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'మెగా జుంబాస ఫిట్‌నెస్ కార్యక్రమం అక్కడికి చేరిన వేలాది మందిని విశేషంగా ఆకట్టుకుంది. వేగవంతమైన సంగీత వాయిద్యాల నడుమ సాగిన ఈ జుంబా నృత్య ప్రదర్శనలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ స్వయంగా పాల్గొని యువ క్రీడాకారులతో కలిసి అడుగులు వేస్తూ వారిలో సరికొత్త జోష్ నింపడం విశేషం.

జుంబా ప్రదర్శన అనంతరం క్రీడాకారుల్లో శారీరక శ్రమ మరియు ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహించిన భారీ '5 కే వాకథాన్' కార్యక్రమాన్ని మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ కలిసి జెండా ఊపి ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ నడక సాగుతున్నంత సేపూ క్రీడాకారుల జయజయ ధ్వానాలతో హైదరాబాద్ నడిబొడ్డు మార్మోగిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన దాదాపు 2,000 మందికి పైగా యువ క్రీడాకారులు, అథ్లెట్లు, విద్యార్థులు ఈ వాకథాన్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ సుదీర్ఘ నడక యాత్ర బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ మీదుగా సాగి, ఆపై సుందరమైన ట్యాంక్ బండ్ రహదారిని తాకుతూ, చారిత్రాత్మక అంబేద్కర్ మహావిగ్రహం పరిసరాల గుండా ముందుకు సాగింది. అక్కడ నుండి బూర్గుల రామకృష్ణారావు భవనం, ఈగల్ సర్కిల్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం మరియు అసెంబ్లీ కంట్రోల్ రూమ్ మీదుగా ప్రయాణిస్తూ, చివరకు ఎల్బీ ఇండోర్ స్టేడియం



ప్రాంగణానికి చేరుకోవడంతో ఈ భారీ వాకథాన్ విజయవంతంగా ముగిసింది. రోడ్ల వెంట నడుస్తున్న క్రీడాకారులను ఉద్దేశించి మంత్రులు మాట్లాడుతూ, యువత తమ రోజువారీ జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని, అప్పుడే ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి పునాది పడుతుందని ఆకాంక్షించారు.

వాకథాన్ ముగిసిన తర్వాత ఎల్బీ ఇండోర్ స్టేడియం లోపల సమాజంలోని భిన్న వర్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యోగా మరియు మెడిటేషన్ (ధ్యానం) శిబిరాలు ప్రారంభమయ్యాయి. సమాజంలో వెనుకబడిన లేదా ప్రత్యేక శ్రద్ధ అవసరమైన దివ్యాంగులు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్ల (వృద్ధుల) శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఈ ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రశాంతమైన ధ్యాన కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా పాల్గొని, యోగాసనాలు వేస్తూ అందరినీ ప్రేరేపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యాంత్రిక మరియు ఒత్తిడితో కూడిన జీవన విధానంలో మానసిక ప్రశాంతతను దక్కించుకోవడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి యోగా మరియు నిరంతర ధ్యానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉదయం పూట కొంత సమయాన్ని తమ ఆరోగ్యం కోసం కేటాయించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క యువకుడు, క్రీడా ప్రేమికుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు సాగనున్న ఈ సంబరాల్లో భాగంగా జిల్లాల వారీగా విభిన్న క్రీడా పోటీలను, యువజన సదస్సులను విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# బైక్ ను ఢీ కొట్టిన లారీ

- **మహిళ మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు**
- **బాన్సువాడ ఆసుపత్రికి తరలింపు.**

**పెద్ద కొడప్‌గల్ మే18(డిడి9 వార్త):**

పెద్ద కొడప్‌గల్ మండలంలోని బేగంపూర్ ఎక్స్ రోడ్డుపై సోమవారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బిచ్కుంద మండలం పెద్ద దడ్డి గ్రామానికి చెందిన మస్తాన్, రేష్మ, మహిన్ ముగ్గురు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో రేష్మ (40) అనే మహిళ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు మస్తాన్,మహిన్ తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వెంటనే స్పందించి వారిని చికిత్స నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంతో కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.






# కొడంగల్‌లో 'ధాన్యం' ధర్నా..

- **విత్తనాల 'స్కామ్' పై సబిత ఆగ్రహం**
- **దౌలాబాద్‌లో బీఆర్ఎస్ భారీ రస్తారోకో**
- **రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శ**
- **వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం**
- **బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన సబితా ఇంద్రారెడ్డి**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రైతాంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో వరి ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని, వేరుశనగ విత్తనాల పంపిణీలో జరిగిన భారీ కుంభకోణం పై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ రోడ్డు పక్కన, రహదారి పై ధర్నా (రస్తారోకో) నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శోభప్రద్ పటేల్ లతో కలిసి ఆమె ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు పై బైఠాయించిన నేతలు, రైతులతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దౌల్తాబాద్‌ను హోరెత్తించారు.

**సీఎం నియోజకవర్గంలోనే ఈ దుస్థితా ?**

ధర్నానుద్దేశించి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పరిధి ప్రాంతమని, ఇక్కడే రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్రంలో మిగతా జిల్లాల దుస్థితిని అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు క్వింటా వరికి రూ. 500 బోనస్ ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, ఇప్పుడు కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా రైతులను వంచిస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి రైతులు ధాన్యం కుప్పల వద్ద తిండి తిప్పలు లేక కాపలా కాస్తున్నారని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు, కొందరు అధికారులు కుమ్మక్కై తాలు, తరుగు పేరుతో క్వింటాకు 5 నుండి 10 కిలోల వరకు కటింగ్ పెడుతూ రైతుల కష్టాన్ని నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

**వేరుశనగ విత్తనాల స్కామ్ పై విచారణ జరపాలి..**

ఈ ప్రాంతంలో వరి కొనుగోళ్ల వైఫల్యంతో పాటు వేరుశనగ విత్తనాల పంపిణీలో పెద్ద ఎత్తున స్కామ్ జరిగిందని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. సబ్సిడీపై అర్హులైన పేద రైతులకు అందాల్సిన నాణ్యమైన వేరుశనగ విత్తనాలను పక్కదారి పట్టించి, దళారుల పరం చేశారని మండిపడ్డారు. నాసిరకం విత్తనాలను అంటగడుతూ, సబ్సిడీ నిధులను స్వాహా చేసిన అధికార పార్టీ నేతలు, అధికారుల పై తక్షణమే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**గింజా కొనేవరకు పోరాటం ఆపబోం : నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి**

మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో బార్దాన్ సంచులు, లారీల కొరతను సాకుగా చూపిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. దౌల్తాబాద్ మండలంలోని ప్రతి కేంద్రం నుంచి యుద్ధప్రాతిపదికన ధాన్యం సేకరించి, రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కొడంగల్ నుంచే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


## హస కొత్తూర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :** కమ్మర్‌పల్లి మండల పరిధిలోని హస కొత్తూరు గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి ఈ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ నూతన డ్రైనేజీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో హస కొత్తూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, వార్డు సభ్యులు పసుల గంగు, కల్లెడ కాశవ్వ, పెద్ది సృజన్, కుందేటి శ్రీనివాస్, కనుక నరసయ్య, రాధారపు గంగాధర్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీకాంత్, లక్కా రణధీర్ పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ఔషధ విక్రయాలకు వ్యతిరేకంగా 20న మెడికల్ షాపుల బంద్

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :** ఆన్‌లైన్ ద్వారా మందుల సరఫరాను నిరసిస్తూ అఖిల భారత కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపులో భాగంగా ఈ నెల 20వ తేదీ బుధవారం దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు కమ్మర్‌పల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు అల్గొట్ రమేష్ తెలిపారు. ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కమ్మర్‌పల్లి తహసీల్దార్, స్థానిక ఎస్సైలకు అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం (మెమోరాండం) అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అల్గొట్ రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆన్‌లైన్ ద్వారా మందులను తెప్పించుకుని వాడడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాంతకమైన, నిషిద్ధ మందులు కూడా ఆన్‌లైన్‌లో సులభంగా లభించే అవకాశం ఉన్నందున, ఈ విధానం ప్రజా బాహుళ్యానికి నష్టదాయకమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఔషధ విక్రయాలను అరికట్టి, సంప్రదాయ మెడికల్ షాపుల మనుగడను, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే డిమాండ్‌తో బుధవారం ఒక్కరోజు పాటు మందుల దుకాణాలను పూర్తిగా మూసివేసి నిరసన తెలియజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి సూర శ్రీనివాస్, జిల్లా సలహాదారులు అన్నం గణపతి రామ్, అసోసియేషన్ సభ్యులు బొగ రామస్వామి, గుడ్ల నవీన్, సాయిచరణ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోనగిరి భాస్కర్ నియామకం

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :** కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఉప్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బోనగిరి భాస్కర్ నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డిల సమన్వయంతో పార్టీ అధిష్టానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన అధ్యక్షుడు బోనగిరి భాస్కర్‌తో పాటు, తాజా మాజీ అధ్యక్షుడు సుంకేట రవిని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్, యూనియన్ కోఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఉప్లూర్ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, పడిగేలా ప్రవీణ్, ఉప సర్పంచ్ తక్కురి ముత్యం, రాజేష్, నిమ్మ రాజేంద్రప్రసాద్, శైలేందర్, కుంట ఆనంద్, జగదీష్, శేఖర్, నరేష్, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, విజయ్, బైండ్ల శ్రీనివాస్, కమ్మరి నరేష్, తక్కురి రాజశేఖర్, చౌట్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి అల్లాకొండ రాజేష్, నాగుల ప్రదీప్, అడ్వకేట్ సుంకరి విజయ్, బోనగిరి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తరప్రదేశ్‌లో వరుస రోడ్డు ప్రమాదాలు

**మొదటిపేజీ తరువాయి**

నుండి బలంగా ఢీకొనడంతో 10 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, అత్యవసర రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను కాపాడి సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను స్వాధీనం చేసుకుని తదుపరి ప్రక్రియ నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ వరుస ప్రమాదాల వార్త తెలుసుకున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని ప్రకటించారు.

లఖీమ్‌పుర్ ఖీరీ పోలీసు అధికారులు అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, జిల్లాలోని ఊంచ్ గ్రామం సమీపంలో గల సిసైయా జాతీయ రహదారిపై సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈ భీకర ప్రమాదం సంభవించింది. ఒక టాటా మ్యాజిక్ ప్రయాణికుల వాహనంలో డ్రైవర్‌తో పాటు సుమారు 12 మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. వీరంతా రోజువారీ కూలి పనుల నిమిత్తం లఖీమ్‌పుర్ ఖీరీ పట్టణ ప్రాంతానికి వెళ్తున్నట్లు సమాచారం. ప్రయాణికులలో ఎనిమిది మంది పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ప్రయాణంలో ఉండగా ఒక్కసారిగా వాహనం డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో, టాటా మ్యాజిక్ వాహనం ముందు వెళ్తున్న పెద్ద ట్రక్కును అత్యంత వేగంగా వెనుక వైపు నుండి ఢీకొట్టింది. ఢీకొట్టిన వేగానికి ఆ చిన్న వ్యాన్ పూర్తిగా నలిగిపోయి నుజ్జునుజ్జు అయింది. వాహనం శిథిలాల మధ్య ప్రయాణికులు ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేయడంతో, ఆ శబ్దాలు విన్న చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హైవేపైకి పరుగెత్తుకుంటూ వచ్చారు.

ఈ ప్రమాద స్థలంలో దృశ్యాలు అత్యంత హృదయవిదారకంగా మారాయి. వాహనం లోపలి భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో, మృతదేహాలను మరియు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారిని బయటకు తీయడం స్థానికులకు, పోలీసులకు కత్తిమీద సాములా మారింది. గ్యాస్ కట్టర్లు, ఇతర ఇనుప పరికరాల సహాయంతో వాహన భాగాలను కట్ చేసి, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల మధ్య మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘోర దాటికి తొమ్మిది మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న మరో ఐదుగురిని పోలీసులు సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ మరొకరు మరణించడంతో మొత్తం మృతుల సంఖ్య పదికి చేరింది. మిగిలిన నలుగురు బాధితుల పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. మరణించిన వారంతా రోజువారీ శ్రామికులు కావడంతో ఆయా గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల పూర్తి వివరాలను సేకరించేందుకు పోలీసులు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారు.

ఈ ఘోర ప్రమాదంపై లఖ్నో నుంచి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తక్షణమే స్పందించారు. జిల్లా యంత్రాంగం, పోలీసు ఉన్నతాధికారులు సంఘటనా స్థలంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో అత్యుత్తమ మరియు ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ, రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని లఖీమ్‌పుర్ ఖీరీ జిల్లా కలెక్టర్, ఎస్పీలను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇదిలా ఉండగా, ఉత్తరప్రదేశ్‌లోని అమేఠీ జిల్లాలో సోమవారం ఉదయం ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సులో ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంభవించినప్పటికీ, కేవలం డ్రైవర్, కండక్టర్ల అప్రమత్తత మరియు సమయస్ఫూర్తి వల్ల ఒక భారీ ప్రాణనష్టం తృటిలో తప్పింది. సుమారు 35 మంది ప్రయాణికులతో ఈ బస్సు ప్రయాగ్‌రాజ్ ఫైజాబాద్ జాతీయ రహదారి గుండా ప్రయాణిస్తోంది. దుర్గాపూర్ మార్కెట్ ప్రాంతానికి చేరుకోగానే బస్సు ఇంజిన్ క్యాబిన్ నుండి దట్టమైన పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. ప్రమాదాన్ని ముందే ఊహించిన అతడు వెంటనే బస్సును రోడ్డు పక్కన సురక్షితంగా ఆపి, ప్రయాణికులను అలర్ట్ చేశాడు. కండక్టర్ తక్షణమే బస్సు అత్యవసర తలుపులు తెరిచి, ప్రయాణికులందరినీ సామాన్లతో సహా కిందకు దించేశాడు. ప్రయాణికులు కిందకు దిగిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి, వాహనం పూర్తిగా అస్థిపంజరంగా మారిపోయింది. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మరోవైపు, ఆదివారం రాత్రి వేళ బహ్రైచ్‌నేపాల్ అంతర్జాతీయ రహదారిపై జరిగిన మరొక ఘోర ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. బహ్రైచ్ నగరానికి చెందిన ఆరుగురు స్నేహితులు ఒక కారులో ప్రయాణిస్తుండగా, ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక కంబైన్ హార్వెస్టర్ (పంట కోసే భారీ యంత్రం) వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు రోడ్డు పక్కన ఉన్న లోతైన అగాధంలోకి పడిపోయింది. కారులో ఉన్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే హార్వెస్టర్ డ్రైవర్ వాహనాన్ని వదిలిపెట్టి చీకట్లోకి పారిపోయాడని, అతడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని బహ్రైచ్ పోలీసులు వెల్లడించారు.

ఇదే సిరీస్‌లో, షాజహాన్‌పూర్ జిల్లాలోని కాంత్ పట్టణం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన మరో రహదారి ప్రమాదంలో ఒక మహిళ సహా ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. జలాలాబాద్ రహదారి గుండా ప్రయాణికులతో వెళ్తున్న ఒక ఆటోరిక్షాను ఎదురుగా వస్తున్న ఒక భారీ వేగవంతమైన ట్రక్కు నిర్లక్ష్యంగా ఢీకొట్టింది. ఆటోరిక్షాను ట్రక్కు చాలా దూరం ఈడ్చుకెళ్లడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే నలిగిపోయి మరణించారు. ఆటోలో ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ వరుస రోడ్డు ప్రమాదాలు ఉత్తరప్రదేశ్‌లో వాహనాల వేగ నియంత్రణ, రహదారి భద్రతా నియమాల అమలుపై పలు ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. రవాణా శాఖ అధికారులు హైవేలపై నిఘా పెంచాలని, అతివేగంగా నడిపే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ధాన్యం కొనుగోళ్లు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియపై అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, మిల్లుల వద్ద లారీలు రోజు తరబడి వేచి ఉండకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. నాలుగు రోజుల క్రితమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఆ దిశగా మొత్తం ప్రభుత్వ వ్యవస్థ అంతా సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసిన 314 కొనుగోలు కేంద్రాలకు ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి వచ్చి చేరిందని, జిల్లాకు నిర్దేశించిన ఈ లక్ష్యాన్ని వంద శాతం విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నొక్కి చెప్పారు.

జిల్లాలో ఇప్పటివరకు 1.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, మిగిలి ఉన్న మరో 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణను రాబోయే వారం రోజుల్లో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన పంటకు సకాలంలో డబ్బులు చెల్లించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో భాగంగానే జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యానికి సంబంధించి 63 శాతం మేర, అంటే సుమారు రూ. 237.39 కోట్ల నిధులను నేరుగా బ్యాంకుల ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ పంటను అమ్ముకోవడానికి రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకూడదని, వడ్ల రాకకు అనుగుణంగా లారీల సంఖ్యను భారీగా పెంచాలని లారీ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో మరియు రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత తీవ్రంగా ఉండటం వల్లే రవాణా ప్రక్రియ మందగిస్తోందని, తగినంత మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొన్ని సహకార సంఘాల సెంటర్లలో సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని గుర్తిస్తూ, మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా ఐకేపీ ఆధ్వర్యంలోని మహిళా సంఘాల సెంటర్లను ఎక్కువగా రంగంలోకి దించితే కొనుగోళ్లు వేగంగా సాగుతాయని అభిప్రాయపడ్డారు.

ధాన్యం సేకరణ ముగిసిన వెంటనే రవాణా పరంగా ఎలాంటి రద్దీ లేదా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, రోడ్లపై ఎక్కడ లారీలు కనిపించినా వాటిని వెంటనే ధాన్యం రవాణాకు ఉపయోగించుకునేలా పోలీస్, రవాణా శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం వల్ల లారీలు రెండు రోజుల పాటు అక్కడే నిలిచిపోతున్నాయని, దీనివల్ల కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత ఏర్పడుతోందని మండిపడ్డారు. గత పంట సీజన్లలో మిల్లుల వద్ద ఇలాంటి అన్‌లోడింగ్ సమస్యలు రాలేదని గుర్తుచేస్తూ, రైస్ మిల్లర్లు అదనపు హమాలీలను



నియమించుకుని ఎప్పటికప్పుడు లారీలను దించి వెనక్కి పంపాలని సూచించారు. గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక హమాలీలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని, కేవలం బీహార్ వంటి ఇతర రాష్ట్రాల హమాలీలపైనే ఆధారపడటం వల్ల ఈ సమస్య తీవ్రమవుతోందని తెలిపారు. గ్రామాల్లో స్థానిక హమాలీలను సమకూర్చే బాధ్యతను ఐకేపీ ఇంచార్జ్‌లకే అప్పగిస్తున్నామని, జిల్లా అధికారులు దీనిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వారం రోజుల్లో దాదాపు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని టార్గెట్ విధించారు.

భవిష్యత్తులో రాష్ట్ర మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో సన్న బియ్యం డిమాండ్‌కు సరిపడా సన్న రకం ధాన్యం పండించేలా రైతుల్లో వ్యవసాయ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇటీవల సిద్దిపేటలో జరిగిన ఒక సమీక్షా సమావేశంలో ఆ జిల్లాకు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం కాగా, కేవలం 70 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి మాత్రమే వచ్చిందని, కరీంనగర్ జిల్లాలో అలాంటి కొరత వచ్చే పరిస్థితి రాకూడదని హెచ్చరించారు. రైస్ మిల్లులకు, లారీ అసోసియేషన్లకు ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని, అయితే ధాన్యం సేకరణలో రవాణా ఇబ్బందులు లేకుండా పోలీస్, రవాణా శాఖ అధికారులు, లారీ అసోసియేషన్ పూర్తి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఏఈవో నుండి మొదలుకుని మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎమ్మార్వో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, జిల్లా స్థాయిలో సివిల్ సప్లైస్, డీసీవో, మెప్మా, డీఆర్డీఏ, సహకార సంఘాలు, రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు ఒక టీమ్‌లా కలిసి పనిచేసినప్పుడే ఈ బృహత్తర ప్రక్రియ సజావుగా సాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మానకొండూర్, హుస్నాబాద్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సహా వివిధ ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్లు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుమారుడికి సీపీ అభినందన

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బాశెట్టి శ్రీనివాస్ కుమారుడు శ్రేయస్సు కృష్ణ ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య (ఐపీఎస్) తన కార్యాలయంలో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగుల పిల్లలు కష్టపడి ఉన్నత చదువులు చదివి, సమాజానికి ఎంతో సేవలందించే వైద్య వృత్తిలో స్థిరపడటం పోలీస్ శాఖకే ఎంతో గర్వకారణమని కొనియాడారు. కష్టపడి చదివి డాక్టరుగా ఎదిగిన శ్రేయస్సు కృష్ణను తోటి పోలీస్ సిబ్బంది పిల్లలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది పిల్లల ఉన్నత చదువులకు తమ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం, భరోసా ఉంటాయని ఈ సందర్భంగా సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 42 ఫిర్యాదుల స్వీకరణ

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య (ఐపీఎస్) నేరుగా అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో సీపీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై మొత్తం 42 ఫిర్యాదులు రాగా, వాటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలను ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాధితుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరిస్తూ ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేలా, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఈ సందర్భంగా సీపీ స్పష్టం చేశారు








# వడ్డెర కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.

- 67 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోలు, 2 ట్రాక్టర్లు స్వాధీనం.
- 98 దేశిదారూ, 12 లిక్కర్ బాటిల్ స్వాధీనం, ముగ్గురిపై కేసులు నమోదు.
- ఆసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు.
- ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ
- 100మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి 9 వరకు తనిఖీలు.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్)**

ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని వడ్డెర కాలనీ లో ఉదయం ఐదు గంటల నుండి 8 గంటల వరకు 100 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 67 ద్విచక్ర వాహనాలు, 16 ఆటో లను, రెండు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తనిఖీలలో 98 దేశీ దారు, 12 లిక్కర్, బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ముగ్గురుపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా సత్ప్రవర్తనతో మెదలాలను తెలిపారు. ఇదివరకే కేసులలో నమోదైన వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని, ఇంతకీ మారని పక్షంలో చివరగా పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దొంగతనాలు చేసే వారి, నేరాలు చేసే వారి సమాచారం పోలీసులకు అందజేయాలని కాలనీకి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. వాహనాలను వితౌట్ నంబర్ ప్లేట్ నడపడం, లైసెన్సు లేకుండా నడపడం చట్టరీత్య నేరంగా పరిగణించబడుతుందని అలాంటి చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్, కె ఫణిదర్, కె స్వామి, బిడి ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు డి వెంకటి,టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐలు రాధిక, విష్ణువర్ధన్, ఎస్సైలు దేవేందర్, విష్ణు ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత ఆరోగ్యం పై ద్రుష్టి సరించాలి







- ఆరోగ్య మె మహాబగ్యం

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )**

యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష అన్నారు. సోమవారం ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి చేపట్టిన 5కే మారథాన్ రన్ లో వారు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, నేతాజీ చౌక్, అంబెడ్కర్ చౌక్ మీదుగా తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు సాగింది. ఈ రన్ లో ఉద్యోగులు, యువత, వివిధ వర్గాల వారు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, ఉత్సాహంగా పాల్గొన్నారు. 5K రన్ లో గెలిచినా విజేతలకు ఈ సందర్భంగా మెడల్స్, ప్రశంస పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిత్యజీవితంలో యోగాన్ని భాగస్వామ్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిత్యం ధ్యానం యోగ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డివైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, డిఆర్డిఓ రాథోడ్ రవీందర్, డిపిఓ రమేష్, సంక్షేమ అధికారి మిల్కా, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, క్రీడ కోచ్లు, అధికారులు, యువత, ఉద్యోగులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.






# భీంగల్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు ఘన సన్మానం

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :**

భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మల్లెల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు పర్స అనంతరావులను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నూతన బాధ్యతలు స్వీకరించిన ఇరుపక్షాలకు శాలువాలు కప్పి, పూలమాలలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాబాపూర్ సర్పంచ్ సమీర్, చెంగల్ సర్పంచ్ దూమల రాజు, గొణుగోపుల సర్పంచ్ చరణ్ గౌడ్, పురంపెట్ సర్పంచ్ దేవేందర్ గౌడ్, బచ్చన్ పల్లి సర్పంచ్ జనార్ధన్, పెద్దమ్మకాడి తండా సర్పంచ్ బుక్య రమేష్, దేవక్క, పెట్ సర్పంచ్ అజయ్, ఎంజి తండా సర్పంచ్ దేగవత్ గణేష్, సంతోష్ నగర్ తండా సర్పంచ్ శివ నాయక్, సుదర్శన్ నగర్ తండా సర్పంచ్ వసుంధర నాయక్, తాళ్లపల్లి సర్పంచ్ రాజిరెడ్డి, రహత్ నగర్ సర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు తోట సతీష్, సంగ్యా నాయక్, సందీప్, అంజుమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జీవన్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, పర్స అనంతరావు మాట్లాడుతూ.. తమ నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన మహోత్సవంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోతంగల్ మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన సందీప్

**నిజామాబాద్ పోతంగల్ మే 18(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం గత ఎమ్మార్వో విష్ణు స్థానంలో సోమవారం రోజున నూతన ఎమ్మార్వో గా సందీప్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మార్వో సందీప్ గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అర్జున్ , ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, యాదవరావు ,లక్ష్మణ్ ,సురేష్ ,అజారుద్దీన్, శ్రీకాంత్, జన సంరక్షణ డి ఈ ఓ మల్లేష్ ,బాబు ,తదితరులు పాల్గొన్నారు



# బడిబాటతో వెలుగుబాట

- ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న చిన్నారులు
- విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )**

ప్రతి చిన్నారికి విద్య అందాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన "బడిబాట" కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో విశేష స్పందన పొందుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు అధికారులు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఆధునిక వసతులు, విశాలమైన తరగతి గదులు, పరిశుభ్రమైన పరిసరాలు, ఆట స్థలాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు అందిస్తున్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుండగా, ఆటపాటలతో కూడిన అభ్యాస విధానం చిన్నారులను ఆకట్టుకుంటోంది.
అదనంగా మధ్యాహ్న భోజన పథకం, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వ విద్యను మరింత చేరువ చేస్తున్నాయి. చదువు కొనలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలలు వరంగా మారాయని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.
విద్యార్థుల నమోదు శాతం పెంచడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలబాలికల విద్యా అభివృద్ధి వంటి ముఖ్య లక్ష్యాలతో అధికారులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నారు. "సర్కారు బడిలో చేర్పిద్దాం - పిల్లల భవిష్యత్తు బంగారమయం చేద్దాం" అనే నినాదంతో గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.అక్షరాస్యత శాతం పెంపు, సమాన విద్యా అవకాశాల కల్పన దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ "బడిబాట" కార్యక్రమం సమాజంలో విద్యాపట్ల కొత్త వెలుగులు నింపుతోందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యుడిగా నియమితులైన టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్

సోమవారం తన స్వగ్రామమైన ఉప్లూర్‌కు తొలిసారి విచ్చేయడంతో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి గ్రామ ప్రజలతో కలిసి బాల రాజేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీగా చేరుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ.. ఉప్లూర్ గ్రామ ముద్దుబిడ్డ, పేద కుటుంబంలో జన్మించిన వేణుగోపాల్ యాదవ్ రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పట్టుదలతో ఎదిగారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడిగా మంచి పేరు తెచ్చుకుని, నేడు ప్రభుత్వ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్‌గా నియమితులు కావడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ట్రిబ్యునల్ మెంబర్ బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. తనకు ఇంతటి ఘన స్వాగతం పలికిన స్వగ్రామ ప్రజలకు, మహిళలకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠతకు నిష్పక్షపాతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్వగ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమై, అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, మండల ఉపాధ్యక్షుడు వన్నెల రాజేశ్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్, పార్టీ నాయకులు గంగరెడ్డి, తిరుపతి రెడ్డి, అడ్వకేట్ సుంకరి విజయ్, సాధుల్లా, రాకేష్, అనిల్, డాక్టర్ నరేష్, శ్రీనివాస్, సాధిక్, ఆంజనేయులు, సల్మాన్, క్రాంతి రెడ్డి, సాగర్, రమేష్, ఉబెద్, సాగర్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పాపం.. పాంటింగ్.. ఆ ఫోటో చూస్తుంటే భావోద్వేగంగా ఉంది

- వరుసగా ఆరో ఓటమితో పంజాబ్ ప్లేఆఫ్స్ ఆశలు సంక్లిష్టం
- డగౌట్‌లో ఒంటరిగా కనిపించిన హెడ్ కోచ్ రికీ పాంటింగ్
- పంజాబ్ పరిస్థితికి ఫ్రాంచైజీదే బాధ్యతన్న రవిచంద్రన్ అశ్విన్
- రెండు హోం గ్రౌండ్‌లలో ఆడటమే ఓటములకు కారణమని విమర్శ
- క్రికెట్ కన్నా వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని వ్యాఖ్య






**డిడి9 వార్త:**

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రస్థానం దాదాపు ముగిసినట్టే. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో ఓటమితో ఆ జట్టు వరుసగా ఆరో పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఓటమితో పంజాబ్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమణ అంచున నిలిచింది. మ్యాచ్ అనంతరం డగౌట్‌లో హెడ్ కోచ్, దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ ఒంటరిగా, తీవ్ర నిరాశతో కూర్చున్న దృశ్యం అందరినీ కదిలించింది.

ఈ ఫోటోపై టీమిండియా వెటరన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో స్పందించాడు. పాంటింగ్ ఒంటరిగా కూర్చున్న చిత్రం ఎంతో భావోద్వేగంతో కూడుకున్నదని, పంజాబ్ పరిస్థితికి ఫ్రాంచైజీ యాజమాన్యమే కారణమని తీవ్ర విమర్శించాడు. జట్టు ప్రయోజనాలను పక్కనపెట్టి, రెండు వేర్వేరు హోం గ్రౌండ్‌లలో ఆడాలన్న ఫ్రాంచైజీ నిర్ణయమే కొంపముంచిందని స్పష్టం చేశాడు.

అశ్విన్ మాట్లాడుతూ.. "ఈ టోర్నీలో టాప్ 2లో నిలవాల్సిన జట్టు ఇలాంటి స్థితికి రావడం బాధాకరం. నేను 2018లో ఇదే కుర్చీలో కూర్చున్నాను. ఛాంపియన్ జట్లేవీ రెండు, మూడు హోం గ్రౌండ్‌లలో ఆడవు. మొహాలీలో వరుసగా గెలిచి, మంచి ఊపు మీదున్న సమయంలో ధర్మశాలకు వచ్చి వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయారు. వారి ఓటమికి వారే కారణం" అని అన్నాడు.

"మొహాలీ, ధర్మశాల పిచ్‌లకు పేస్, బౌన్స్ విషయంలో చాలా తేడా ఉంది. ఎత్తులో తేడా ఉండటంతో పిచ్ భిన్నంగా ప్రవర్తిస్తుంది. దీని వల్ల యువ ఆటగాళ్లు, విదేశీ ఆటగాళ్లు కూడా తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. క్రికెట్ అవసరాల కన్నా వ్యాపార ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ధర్మశాలలో ఒక్క మ్యాచ్ గెలిచినా ఇప్పుడు వారి పరిస్థితి వేరేలా ఉండేది. ఈ పరిస్థితికి రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంతో బాధపడతారు. కానీ, గెలవాలనుకుంటే సొంత మైదానాన్ని వదిలి ఇలాంటి తప్పులు చేయకూడదు" అని అశ్విన్ ఘాటుగా వ్యాఖ్యానించాడు. కాగా, పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో తమ చివరి మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది.

# ఒకరు మెచ్చారు.. మరొకరు హెచ్చరించారు.. వైభవ్‌పై భజ్జీ, కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు!

- భారత జట్టుకు ఆడాలంటే వైభవ్ ఫీల్డింగ్ మెరుగుపరుచుకోవాలన్న కైఫ్
- ఢిల్లీతో మ్యాచ్‌లో మిస్‌ఫీల్డింగ్‌తో రన్స్ ఇచ్చాడని విమర్శ
- వైభవ్ బ్యాటింగ్ అద్భుతమని, క్రిస్ గేల్ కంటే ప్రమాదకరమన్న భజ్జీ
- యువ ఆటగాడి ప్రతిభపై భిన్నంగా స్పందించిన భారత మాజీ క్రికెటర్లు

**డిడి9 వార్త:**

యువ సంచలనం, రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ క్రికెటర్లు భిన్న రీతిలో స్పందించారు. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణిస్తున్నా, ఫీల్డింగ్‌లో చాలా మెరుగుపడాల్సి ఉందని మహమ్మద్ కైఫ్ హెచ్చరించగా, అతని బ్యాటింగ్ శైలిని హర్భజన్ సింగ్ ఆకాశానికెత్తాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ ఓటమి అనంతరం వీరిద్దరూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మ్యాచ్‌లో వైభవ్ కేవలం 21 బంతుల్లోనే 46 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించాడు.

ఈ సందర్భంగా మహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. వైభవ్ భారత జట్టుకు ఆడాలంటే తన ఫీల్డింగ్ నైపుణ్యాలను తప్పనిసరిగా మెరుగుపరుచుకోవాలని స్పష్టం చేశాడు. "ఆటగాళ్లను ఎంపిక చేసే స్కౌట్లు ఫీల్డింగ్ టెస్టు కూడా నిర్వహించాలి. వైభవ్ ఒక్క క్యాచ్ కూడా పట్టినట్టు నేను చూడలేదు. ఢిల్లీతో మ్యాచ్‌లో ఒక బంతి మంచి ఎత్తులో అతని వద్దకు వచ్చింది. ఆ క్యాచ్ పట్టడానికి అతను సరైన పొజిషన్‌లో ఉన్నప్పటికీ, అనవసరంగా గాల్లోకి ఎగిరి జారవిడిచాడు. బ్యాటింగ్‌లో అతను చాలా ప్రతిభావంతుడు, కానీ ఫీల్డింగ్ విషయంలో అతను ఇంకా సిద్ధంగా లేడు" అని కైఫ్ విశ్లేషించాడు.



మరోవైపు మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం వైభవ్ బ్యాటింగ్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్‌ను ఎదుర్కోవడం ఏ బౌలర్‌కైనా సవాల్ అని అన్నాడు. "వైభవ్‌కు బౌలింగ్ చేయాల్సి వస్తే, ఎలాగైనా అతని వికెట్ తీయాలనే ప్లాన్‌తో వెళతా. కానీ, అతను ఉన్న ఫామ్‌కు అది కష్టమే. అతని హిట్టింగ్ ఆర్క్‌కు దూరంగా బంతిని స్పిన్ చేయడమే నా వ్యూహం. నేను ఎంతో మంది ఆటగాళ్లతో ఆడాను. క్రిస్ గేల్ వికెట్‌ను కూడా చాలాసార్లు తీశాను. కానీ, వైభవ్ ఒక డిఫరెంట్ లెవెల్. 15 ఏళ్ల వయసులో ప్రతి బౌలర్‌ను సిక్సర్లు కొట్టడం మాములు విషయం కాదు" అని భజ్జీ కొనియాడాడు.

మొత్తం మీద బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వైభవ్ సూర్యవంశీ, ఫీల్డింగ్‌లో కూడా రాణిస్తేనే జాతీయ జట్టులో స్థానం సులభమవుతుందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నిరాశగా ఉంది.. కానీ ఆశ చావలేదు: పంజాబ్ కోచ్ హోప్స్

- వరుసగా ఆరో ఓటమిని మూటగట్టుకున్న పంజాబ్
- ఓడినా ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉన్నాయన్న కోచ్
- బ్యాటింగ్, బౌలింగే దెబ్బతీసిందని ఆవేదన
- జట్టు పుంజుకుంటుందని ఆశాభావం

**డిడి9 వార్త:**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో వరుసగా ఆరో ఓటమి పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చింది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత పంజాబ్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హోప్స్ స్పందించాడు. ఈ ఓటమి నిరాశపరిచిందని, అయినా ప్లేఆఫ్స్ ఆశలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నాడు.

ధర్మశాలలో జరిగిన ఈ మ్యాచ్‌లో 223 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 23 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమిపై హోప్స్ మాట్లాడుతూ "నిజాయతీగా చెప్పాలంటే ఇది చాలా నిరాశపరిచింది. మేం ఇప్పుడు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో ఉన్నాం. అయినా మాకు ఇంకా ఆశ ఉంది. కొన్ని విభాగాలను మెరుగుపరుచుకుని పుంజుకోవాలి" అని అన్నాడు.



మ్యాచ్ గురించి విశ్లేషిస్తూ "బౌలింగ్‌లో, బ్యాటింగ్‌లో మేం ఎప్పుడూ వెనుకబడే ఉన్నాం. పవర్‌ప్లేలో బాగానే నియంత్రించినా, ఆ తర్వాత ఆర్సీబీ బ్యాటర్లు భారీ ఓవర్లతో పైచేయి సాధించారు. ఛేజింగ్‌లోనూ కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయాం" అని హోప్స్ వివరించాడు.

ఈ విజయంతో ఆర్సీబీ 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంది. మరోవైపు, 13 మ్యాచుల్లో 13 పాయింట్లతో ఉన్న పంజాబ్, తమ చివరి మ్యాచ్‌లో గెలవడంతో పాటు ఇతర జట్ల ఫలితాలు కూడా అనుకూలంగా వస్తేనే ప్లేఆఫ్స్ ఆశలు నిలుపుకుంటుంది. "మాకు వారం రోజులు సమయం ఉంది. మిగతా మ్యాచ్‌ల ఫలితాలు మాకు అనుకూలిస్తాయని ఆశిస్తున్నాం. జట్టులో తిరిగి నమ్మకాన్ని నింపి, సానుకూలంగా ముందుకు సాగాలి" అని హోప్స్ పేర్కొన్నాడు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై చీతా ఫోర్స్ మెరుపు దాడులు

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :**






నిజామాబాద్ నగరంలో అక్రమంగా నిల్వ ఉంచి తరలిస్తున్న రేషన్ (పీడీఎస్) బియ్యాన్ని పోలీసులు సోమవారం మెరుపు దాడులు చేసి భారీగా స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య (ఐపీఎస్) ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది నగరంలోని మూడు చోట్ల ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిలయన్స్ షాపింగ్ మాల్ ఎదురుగా రోడ్డుపై అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమైంది. దీంతో పోలీసులు బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నాలుగో పట్టణ పోలీసులకు అప్పగించారు. అదేవిధంగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజాహిద్ నగర్ కాలనీలో అబ్దుల్ అల్తాఫ్ అనే వ్యక్తి వద్ద ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తహెద్ పుర కాలనీలో గల సయ్యద్ సాజిద్ అలీ వద్ద మరో రెండు క్వింటాళ్ల బియ్యాన్ని చీతా ఫోర్స్ సిబ్బంది పట్టుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు అప్పగించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, విక్రయించడం, రవాణా చేయడం చట్టవిరుద్ధమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ మూడు ఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## ధరల పెంపుతో సామాన్యుడి బతుకు ఛిన్నాభిన్నం: ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన

**నిజామాబాద్ జిల్లా, మే 18(డీడీ9 వార్త) :**

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో, రాష్ట్రంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సమీర్ అహ్మద్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అజహర్ ఉద్దీన్, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జుబేర్ అహ్మద్, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖదీర్, శ్రీనివాస్, డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు మహమ్మద్ మక్బూర్, ఘన్‌పూర్ అధ్యక్షుడు షేక్ జాకీర్ తదితరులు పాల్గొని ఉమ్మడిగా ప్రసంగించారు. ప్రభుత్వాలు పన్నుల రూపంలో ప్రజల రక్తాన్ని పిండుకుంటున్నాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ చార్జీలతో పాటు విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచేస్తూ సామాన్యుడికి దూరం చేస్తున్నాయని నాయకులు మండిపడ్డారు. నిత్యం పెరుగుతున్న ధరల రికార్డులతో పేద కుటుంబాల బతుకులు ఛిన్నాభిన్నమవుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని, లేనిపక్షంలో సామాన్య ప్రజల పక్షాన ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరుబాట పడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## IPLలో తెలుగు కుర్రాడి అరంగేట్రం..

**డిడి9 వార్త:**

శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన త్రిపురాన విజయ్ ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అరంగేట్రం చేశాడు. నిన్న ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగగా తెలుగు కుర్రాడు త్రిపురాన విజయ్‌కి అవకాశం దక్కింది. అయితే ఢిల్లీ తరఫున అరంగేట్రం చేసిన త్రిపురాన విజయ్ పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. శ్రీకాకుళం నేల ఎప్పుడూ ప్రతిభకు, పట్టుదలకు నిలయమే అని పేర్కొన్నారు. మన జిల్లా యువకుడు ప్రతిష్టాత్మక వేదికపై నిలవడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని వ్యాఖ్యానించారు. అడ్డంకులను ఛేదించి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టం చేశారు. అంకిత భావం, క్రమ శిక్షణ ఉంటే ఏదైనా సాధ్యమే అని తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. దీంతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఇక నిన్న తన





అరంగేట్ర మ్యాచ్ ఆడిన త్రిపురాన విజయ్ 2 ఓవర్లు వేసి ఏకంగా 29 పరుగులు సమర్పించుకున్నాడు. అయినప్పటికీ రాజస్థాన్ పైన ఐదు వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం గెలిచింది.

# విజయ్ దేవరకొండ కోసం కాదు..



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కుడిచేతి మణికట్టుపై ఉన్న 'ఇర్రీప్లేసబుల్' టాటూ గురించి సోషల్ మీడియాలో నిరంతరం వైరల్ అవుతూనే ఉంటుంది. ఇది విజయ్ దేవరకొండ కోసమే వేయించుకుందా? అంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియా సర్కిల్స్ ఎప్పుడూ దీనికి లవ్ యాంగిల్ జోడిస్తూ గాసిప్స్ క్రియేట్ చేస్తుంటాయి. అయితే, దీని వెనుక ఉన్న అసలు నిజాన్ని, ఒక క్రేజీ ఫ్లాష్‌బ్యాక్‌ను రష్మిక స్వయంగా ఇంటర్వ్యూ లో స్పష్టం చేశారు. రష్మిక మాట్లాడుతూ.. 'నిజం చెప్పాలంటే మొదట నాకు టాటూ వేయించుకోవాలనే ఐడియా అస్సలు లేదు. కానీ నేను కాలేజీలో ఉన్నప్పుడు ఒక అబ్బాయి నా దగ్గరకు వచ్చి.. 'ఆడపిల్లలు అసలు పెయిన్ (బాధను) భరించలేరు. వాళ్లకు సూదులు అన్నా, ఇంజెక్షన్లు అన్నా చాలా భయం' అంటూ కామెంట్ చేశాడు. అప్పుడు ఆడవాళ్లు దేనికైనా సిద్ధమే అని నిరూపించడం కోసం, వాడికి చూపించడం కోసమే ఎలాగైనా టాటూ వేయించుకోవాలని ఫిక్స్ అయ్యాను. కాపీ చేతిపై ఏం రాయించుకోవాలా అని చాలా సేపు ఆలోచించా.. నేను ఎప్పుడూ నా లైఫ్‌లో చాలా రియల్‌గా, నా లాగే ఉండాలనుకుంటాను. ఈ ప్రపంచంలో ఏ ఒక్క మనిషిని, మరొకరు భర్తీ చేయలేరని నేను బలంగా నమ్ముతాను. మనందరం మనదైన శైలిలో 'ఇర్రీప్లేసబుల్'. ఆ విషయాన్ని నాకు నేను ఎప్పుడూ గుర్తుచేసుకోవడానికి, అలాగే నా ప్రొఫెషనల్ అండ్ పర్సనల్ లైఫ్‌లో ఒక గోల్ లాగా పెట్టుకోవడానికి ఈ పదాన్ని టాటూగా వేయించుకున్నాను' అని రష్మిక క్లారిటీ ఇచ్చారు. కాబట్టి సోషల్ మీడియా పేజీలు అనుకుంటున్నట్లు ఈ టాటూకు హీరో విజయ్ దేవరకొండకు ఎలాంటి సంబంధం లేదని, ఇది ఆమె సెల్ఫ్-మోటివేషనల్ టాటూ అని స్పష్టమైంది.

# చదువుకోవడం కోసం సినిమాలకు బ్రేక్



టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ బ్యూటీ, సెన్సేషనల్ హీరోయిన్ శ్రీలీలప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. ఆ మధ్య బాలీవుడ్ సినిమాల కోసమా టాలీవుడ్ ను పక్కన పెట్టిన శ్రీలీల అక్కడ బిజీ అవుతుందని అనుకున్నారు. కాని అక్కడ కూడా ప్రస్తుతం సినిమాలేవి చేయడం లేదు. ఇంతకీ మ్యాటరెంటని ఆరా తీయగా శ్రీలీల సినిమాలేవీ చేయడం లేదట. సినిమాలకు సడెన్ బ్రేక్ ఇచ్చిందట. ఒకప్పుడు చేతినిండా సినిమాలతో రోజుకు రెండు కాల్షీట్లు ఇస్తూ క్షణం తీరిక లేకుండా గడిపిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు వెండితెరకు కాస్త దూరంగా ఉండటం ట్రేడ్ వర్గాల్లో మరియు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఆమెకు సినిమా ఆఫర్లు రాక ఖాళీగా ఉందా అంటే.. అస్సలు కాదు! కావాలనే ఆమె సినిమాలకు విరామం ప్రకటించినట్లు తెలిసింది.

వరుస సక్సెస్‌లతో టాలీవుడ్‌లో టాప్ స్పీడ్‌లో దూసుకుపోతున్న శ్రీలీల ఇలా గ్యాప్ తీసుకోవడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. ఆమెకు అవకాశాలు తగ్గడం వల్ల ఈ గ్యాప్ రాలేదని శ్రీలీల తన చదువుపై దృష్టి పెట్టడం కోసమే ఈ విరామం తీసుకుందట. డాక్టర్ కోర్స్ చదువుతున్న శ్రీలీల అప్పట్లో గుంటూరు కారం సినిమా కోసం ఎగ్జామ్స్ కూడా పోస్ట్ పోన్ చేసుకుంది. కానీ ఇప్పుడు ప్రొఫెషనల్ యాక్టర్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ తన ఎడ్యుకేషన్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతోనే ఆమె సినిమాలను కాస్త పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.

చదువు పూర్తయిన తర్వాత మళ్లీ సరికొత్త ప్రాజెక్ట్‌లతో ఆమె వెండితెరపై రీ ఎంట్రీ ఇవ్వనుంది.

# చిరంజీవి కొత్త చిత్రం.. ముహూర్తం కుదిరింది



ఈ సంక్రాంతికి 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాతో విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు చిరంజీవి. ఇప్పుడీ జోష్‌లోనే కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేయనున్న ఈ 158వ సినిమాకి బాబీ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. 'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి కలయికలో రూపొందనున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమా.. ఈ నెల 21న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని చిరు ఆదివారం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించారు. ఈ మేరకు ఓ వీడియోను అభిమానులతో పంచుకున్నారు. ఈ సినిమాలోని కొత్త లుక్ కోసం ఆయన పడుతున్న కష్టాన్ని.. శరీరాకృతిని మార్చుకునేందుకు చేస్తున్న కఠిన కసరత్తుల్ని ఆ వీడియోలో చూపించారు. మాస్ అంశాలతో నిండిన శక్తిమంతమైన యాక్షన్ కథతో ఈ సినిమా ముస్తాబు కానుంది. చిరు ఇందులో రెండు కోణాల్లో సాగే పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు నుంచే రెగ్యులర్ షూట్ మొదలవుతుందని తెలిసింది. ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి తెరపైకి వచ్చే అవకాశముంది.




# థియేటర్లు దద్దరిల్లడం ఖాయం.. 'పెద్ది' ట్రైలర్ వచ్చేసింది

ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ అవైటెడ్ మూవీగా మారిపోయిన 'పెద్ది' మూవీకి సంబంధించిన ట్రైలర్ తాజాగా రిలీజ్ అయింది. ఈ ట్రైలర్ కట్ ఏకంగా మూడు నిమిషాల ఏడు సెకండ్ల పాటు సాగింది. ఇందులో రామ్ చరణ్ క్యారెక్టర్‌ను పూర్తిగా రివీల్ చేయకుండా, అతని క్యారెక్టర్ మీద మరింత అంచనాలతో పాటు ఆసక్తి రేకెత్తించే ప్రయత్నం చేశారు. బొమన్ ఇరానీ క్యారెక్టర్, "ఇక్కడ ఉన్న ప్రతి కుర్రాడికి ఫేవరెట్ గేమ్ మారుతుందేమో కానీ, ఫేవరెట్ ప్లేయర్ మాత్రం పెద్ది అవుతున్నాడు. అతనేమైనా దేవుడా అంటే.. అతను గుళ్లో దేవుడు కాదు, గ్రౌండ్‌లో దేవుడు" అంటూ ఈ సినిమాకి స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ఎంత ముఖ్యమో చెప్పేలా ఒక డైలాగ్ ఉంది. తర్వాత "ఆటే నా పొగరు" అంటూ రాంచరణ్ చెబుతున్న డైలాగ్ మరింత ఆసక్తి పెంచేలా ఉండగా, జాన్వీ కపూర్ క్యారెక్టరైజేషన్ కూడా కొంచెం అనుమానాలు రేకెత్తించేలా ఉంది.

ఎందుకంటే, ఆమె పాత్ర ఎమ్మెల్యే కుమార్తె పాత్ర అని చెప్పారు కానీ, ట్రైలర్ కట్ మాత్రం అందుకు భిన్నంగా అనిపిస్తోంది. మరోపక్క అప్పలసూరిగా జగపతిబాబుని కూడా రెండు షాట్స్‌లో చూపించి, ఇది వేరే ఇష్యూ ఏదో కూడా డీల్ చేయబోతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. మరో పక్క దివ్యాందు శర్మ "ఆట కూలి నా కొడుకు" అంటూ రాంచరణ్ పాత్రను మెన్షన్ చేస్తూ చెప్పిన డైలాగ్స్‌తో పాటు, రామ్ చరణ్ అండ్ టీం ఆట వస్తువులతో పాటు కొండలు, గుట్టలు దాటి వెళుతున్నట్లు కనిపిస్తున్న షాట్స్ సినిమా మీద ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. క్రికెట్ తో పాటు కుస్తీ, అలాగే రన్నింగ్ కూడా ఈ సినిమాలో కనిపించబోతోందని ట్రైలర్‌తో హింట్ ఇచ్చారు. ట్రైలర్‌తో అసలు కథ రివీల్ చేస్తారని ప్రచారం జరిగింది కానీ, కథ పూర్తిగా రివీల్ కాకుండానే సినిమా మీద ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు మేకర్స్.



# వచ్చే ఏడాది శక్తిశాలిని?

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్ ఫ్రాంచైజీ భాగంలో రాబోతున్న తదుపరి చిత్రం 'శక్తి శాలిని'. 'సైయారా' సినిమా విజయంతో బాలీవుడ్‌లో మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కథానాయిక అనీత్ పడ్డా ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని వచ్చే ఏడాది జనవరిలో థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రణాళిక చేస్తోందట చిత్రబృందం. ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ ముంగింపు దశలో ఉందని.. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనుందని తెలిసింది. అనీత్ పడ్డా ఈ చిత్రంలో ద్విపాత్రాభినయంలో కనిపించనుందని సమాచారం. మంచి, చెడుల మధ్య జరిగే శాశ్వత పోరాటం చుట్టూ ఈ చిత్రం తిరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ ఫ్రాంచైజీని మునుపటి కంటే గాఢమైన కథాంశంతో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారట.



# స్కూల్ పిల్లల కోసం..సల్మాన్ రూ.15 కోట్ల విరాళం..

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే అవుతుంది. స్క్రీన్‌పై ఆయన ఎంత రఫ్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తారో.. నిజ జీవితంలో మాత్రం చాలా సాఫ్ట్ హార్టెడ్ గా ఉంటారు. ఇందులో భాగంగా బీయింగ్ హ్యూమన్ ఫౌండేషన్ ద్వారా నిరంతరం ఎంతోమంది నిరుపేదలకు, చిన్నారులకు సహాయం చేసే సల్మాన్.. తాజాగా ఒక స్కూల్ పిల్లల కోసం చేసిన భారీ విరాళం, దానికి బదులుగా ఆ పిల్లలు ఇచ్చిన గిఫ్ట్ చూసి ఎమోషనల్ అయిన తీరు నెట్టింట వైరల్ అవుతోంది.

వెనుకబడిన ప్రాంతానికి చెందిన కొందరు పాఠశాల విద్యార్థుల చదువు కోసం సల్మాన్ ఖాన్ ఏకంగా రూ.15 కోట్ల రూపాయల భారీ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సాయంతో ఆ స్కూల్‌లో మౌలిక వసతులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ నేపథ్యంలో సల్మాన్‌ను కలిసి ధన్యవాదాలు చెప్పేందుకు వచ్చిన చిన్నారులు ఆయనకు ఒక సర్‌ప్రైజ్ ఇచ్చారు. స్వయంగా చేతులతో తయారు చేసిన ఒక అందమైన గిఫ్ట్ సల్మాన్ ఖాన్‌కు బహుమతిగా అందించారు.

కోట్లాది రూపాయల విలువై న బహుమతులను సైతం సాధారణంగా తీసుకునే భాయ్‌జాన్.. ఆ చిన్నారులు ఎంతో అమాయకంగా, ప్యూర్ లవ్‌తో ఇచ్చిన ఆ చిన్న కానుకను చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. ఆ గిఫ్ట్‌ను గుండెలకు హత్తుకుని, కళ్లల్లో నీళ్లు తిరుగుతుండగా పిల్లలను గట్టిగా కౌగిలించుకున్నారు. సల్మాన్ ఖాన్ లాంటి ఒక మాస్ యాక్షన్ సూపర్‌స్టార్ పిల్లల నిస్వార్థమైన ప్రేమకు కరిగిపోయి ఏడ్చేసిన ఈ విజువల్స్ సోషల్ మీడియాలో అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. "భాయ్‌జాన్ రియల్ హీరో" అంటూ ఫ్యాన్స్ ఈ పోస్ట్‌ను విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు.

# మనోజ్ 'డేవిడ్ రెడ్డి'లో మరో యంగ్ హీరో.. క్లైమాక్స్ మొత్తం అతని చుట్టూనే

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ ప్రస్తుతం 'డేవిడ్ రెడ్డి' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను ఆయన పుట్టినరోజు సందర్భంగా మే 20న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర వార్త టాలీవుడ్ వర్గాల్లో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో మంచు మనోజ్‌తో పాటు మరో యువ హీరో కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. పాత్ర నిడివి తక్కువగానే ఉన్నప్పటికీ, కథలో అది ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమా క్లైమాక్స్‌లో వచ్చే యాక్షన్ సన్నివేశాలు ఆ యువ హీరో పాత్ర చుట్టూనే తిరగనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

దీంతో ఆ పాత్రలో ఎవరు కనిపించబోతున్నారు అనే అంశంపై ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం 'డేవిడ్ రెడ్డి' చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. సోలో హీరోగా మంచు మనోజ్‌కు హిట్ వచ్చి చాలా కాలం కావడంతో, ఈ సినిమాతో ఆయన మళ్లీ సక్సెస్ ట్రాక్‌లోకి వస్తారా అనే ఆసక్తి జనాల్లో కనిపిస్తోంది. హనుమా రెడ్డి యక్కంటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మరియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటిస్తోంది. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్లపై భరత్ మోతుకూరి, వెంకట్ రెడ్డి నల్లాగంగుల నిర్మిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 619, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500081. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 23-SP, SY NO 419, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 501510.